పెద్దకథ

# అనితరసాధ్యుడు

రంగనాయకమ్మ

మర్నాడు పొద్దున్న విమల చీకట్నే వీధి తలుపులు తీసేప్పటికి ఎవరో ఒక యువకరత్నం వార తడవలాగ గేటు పట్టుకుని వేళ్ళాడుతూ దాన్ని తియ్యడానికి విశ్వ ప్రయత్నాలుచేస్తూ విఫలుడౌతున్నాడు.

విమల గుమ్మంలో కనపడగానే గేటుకన్నాల్లో మొహంపెట్టి- ''బుచ్చిబాబుగారిల్లు.... ఇదేనాండీ ?" అన్నాడు.

''అంత పెద్ద బోర్డు కనపడ్డంలేదూ ? కళ్ళజోడు ధరించకపోయావ్" అందామనుకుని చీకట్నే జోకులెందుకు లెమ్మని "ఇదేనండీ," అంటూ తనే గేటు దగ్గరికి వెళ్ళి గేటు తీసింది విమల. ''బుచ్చిబాబుగారింకా లేవలేదు. ఇంత చీకట్నే వచ్చారేమిటి ?" అంది.

"ఆయన....కోసం....కాదండీ ....

"మరెవరికోసం? ఎవరుకావాలి మీకు?"

లోపల్నుంచి నిర్మల నిద్రకళ్ళతో పరిగెత్తుకొచ్చింది. "రారా! చిన్నబ్బాయ్! రారా!" అని ఆహ్వానం పల్కి— "నా ఫ్రెండ్‌లే విమలా! నా క్లాస్‌మేట్. నువ్వు పో. నేను మాట్లాడతాలే." అని నవ్వు మొహంతో అతనికి ఎదురెళ్ళింది. అతను కూడా విమల్ని పాటిలేపి నిర్మలవేపు తిరిగాడు.

"ఓసి దీని దుంపతెగా!" అని విమల ఆశ్చర్యపడుతూ లోపలికి వెళ్ళిపోయింది.

నిర్మలా చిన్నబ్బాయీ ముందుగదిలో కూర్చుని మాటల్లో మునిగిపోయారు.

"ఎప్పుడు బైల్దేరావు? ఎక్కడెక్కావు? ఎక్కడ దిగావు? ఎలా వచ్చావు?" అని నిర్మల ప్రశ్నల వర్షం కురిపించేసోంది.

చిన్నబ్బాయికి పంధొమ్మిదేళ్ళకన్నా ఎక్కువుండవు. సన్నగా, పొడుగ్గా బెత్తంలా వున్నాడు. లేత గచ్చకాయ రంగు పేంటుమీద తెల్ల చొక్కా వేసుకున్నాడు. అంటక తెరేసిన క్రాపు, తెల్లని, నున్నని చెంపలు. మీసాల్లేవు. ఆడపిల్ల చూపుల్లాగా బెదురుగా వున్న చూపులు.

నిర్మలా, అతనూ మాట్లాడుకుంటోంటే ఇద్దరు స్నేహితురాళ్ళు మాట్లాడుకుంటున్నట్టుగా వుంది.

వాళ్ళ గుడగుడలకి బుచ్చిబాబు కూడా లేచి గుమ్మంలోకొచ్చి చూశాడు.

"నా ఫ్రెండ్‌లే బావా! నువ్వెళ్ళి మొహం కడుక్కో" అని నిర్మల బుచ్చిబాబుని వెళ్ళగొట్టేసింది.

ఒక పావుగంట తర్వాత నిర్మల లోపలికొచ్చి- "నా ఫ్రెండ్ ఒక వారం రోజులు ఇక్కడే వుంటాడు." అని ప్రకటించి మొహం కడుక్కోడానికి వెళ్ళిపోయింది.

మొహం కడుక్కుని వొచ్చి— "నా ఫ్రెండ్ కాఫీ,టీలు తాగడు. పాలుఇస్తావో, నీళ్ళు ఇస్తావో" అని హెచ్చరించి మళ్ళీ ఫ్రెండ్ దగ్గరికి పరిగెత్తింది.

బుచ్చిబాబు కోర్టుకి పోయి, విమల పనంతా అయ్యేదాకా వాళ్ళు అవిరామంగా మాట్లాడుకుంటూనే వున్నారు.

తర్వాత అతను వెళ్ళిపోయాడు. నిర్మల ఎగురుకుంటూ లోపలికొచ్చి విమల కాళ్ళమీద పడిపోయింది. "విమలా! ఇవి కాళ్ళుగావు చేతులనుకో. విమలా! నాకు అభయహస్తం ఇవ్వాలే- ఇస్తానంటేనే లేస్తాను. చెప్పు ఇస్తావా లేదా—చెప్పు."



"ఇసాలే చెప్పు"

"మళ్ళీ మాట మార్చకూడదు."

"అబ్బ! చెప్పవే. నా కాళ్ళు లాగి పడేస్తావా యేమిటి?"

"నువ్వా. బావా సాక్షులుగా వుండి నాకూ, చిన్నబ్బాయికీ యివ్వాళే రిజిష్టర్ పెళ్ళి చేయిం...."

విమల స్పృహ తప్పి క్రింద పడిపోయింది.

నిర్మల వంటింట్లోకి పరిగెత్తి మంచి నీళ్ళు తెచ్చి రకరకాల సేవలు చేశాక కాస్సేపటికి లేచి కూర్చుంది.

"ఏమే విమలా! మా పెళ్ళి...."

మళ్ళీ వొరగబోయింది విమల.

"అబ్బ! చాలెద్దూ! ఎన్నిసార్లు స్పృహతప్పుతావేవిటీ?" అని పోట్లాడి కూర్చోబెట్టి తర్వాత తన కథంతా చెప్పుకొచ్చింది.


తను చిన్నబ్బాయిని గాఢంగా ప్రేమిస్తోందట. చిన్నబ్బాయి కూడా తనని గాఢంగా ప్రేమిస్తున్నాడట. అంతలో తన తల్లిదండ్రులు తనకి వేరే పెళ్ళి చెయ్యాలని ఆలోచిస్తున్నారట. తన ప్రేమగాథ చెపితే వాళ్ళు ఖయ్యిమంటారని. ఎందుకంటే. తన ప్రేమ కులాంతర ప్రేమ కాబట్టి. తన ప్రేమని వాళ్ళు గుర్తించరని తను చిన్నబ్బాయిని ఇక్కడికి వొచ్చెయ్యమని వుత్తరం రాసి తను ఇక్కడికి పరిగెత్తుకు వొచ్చేసిందట. చిన్నబ్బాయి కూడా వొచ్చేక అసలు సంగతి చెపుదామని ఈ రెండు రోజులూ వూరుకుందట. తను ఇప్పుడు తన ప్రియుణ్ణి అర్జంటుగా పెళ్ళి చేసుకోకపోతే తన తల్లిదండ్రులు తనని స్వకులంలో ఏదుర్మార్గుడికో, రాక్షసుడికో నీచుడికో, దుష్టుడికో ఇచ్చి పెళ్ళి చేసేస్తారట.

"అంతా చెప్పేశానే విమలా! ఏం చేస్తావో నీదే భారం. నువ్వు మా పెళ్ళి చెయ్యనంటే మేము వురిపోసుకు చనిపోవడమో, సముద్రమున పడిపోవడమో ఆలోచించుకుంటాం. చిన్నబ్బాయి తన బంధువులెవరో వున్నారని వెళ్ళాడు. ఆనక వొచ్చేస్తాడు. అప్పటికి ఏసంగతీ చెప్పెయ్యాలి."

దీర్ఘాలోచనలో మునిగిన విమల తలెత్తి - "సరే, వురిపోసుకు చనిపోవాలో, సముద్రమున పడిపోవాలో అతను వచ్చాక తేల్చేసుకోండి" అని లేవబోయింది.

నిర్మల మళ్ళీ విమల కాళ్ళు పట్టుకుని కిందకి లాగి—

"విమలా! విమలా! అంతేనా? ఏమే నువ్వు కూడా అంతేనా? మా ప్రేమని నువ్వు కూడా గుర్తించవా?" అని ఏడుపు మొహం పెట్టింది.



# వెయ్యేళ్ళ తెలుగు పద్యం

అడగం ద్రొక్కుచు గడ్డి పువ్వులను, కుందాదుల్ తలన్ దాల్చుచె
పడి, దీనాళిని ధిక్కరించి ఘనులన్ పూజించు లోకంబు, క
న్పడునే ప్రేముడి యందు ? నీకు నిజమౌ భక్తుండు నీవారిలో
కడవారిన్ కడు గారవించు మునిపక్ష భక్త చింతామణీ !

— వడ్డాది సుబ్బరాయకవి

గడ్డిపూలను కాళ్ళతో తొక్కి, మొల్లలూ మొదలైనవాటిని తలలో పెట్టుకున్నట్లు, దీనులను తృణీకరించి గొప్పవాళ్ళను పూజిస్తుంది యీ లోకం ! అయితే, అందులో ప్రేమ వుందా ? నీ భక్తుడు అందరికంటే వెనకబడిపోయిన వారినే అందరికంటే యెక్కువగా ప్రేమిస్తాడు.

"భక్త చింతామణి" శతకం, ఆధునిక శతకాల్లో అత్యధిక ఆదరణ పొందింది. వడ్డాది సుబ్బరాయకవి వసుకవిగా ప్రఖ్యాతుడు. మానవున్ని మానవుడు ద్వేషిస్తే, భగవంతుని ఆరాధించి ఫలితంలేదని చెబుతుంది పై పద్యం.

— శ్రుతి

"ఏడిశావ్‌లే ఏం ప్రేమ ఇది? నీకు పదిహేడేళ్ళు. వాడికి ఇంకో ఏడాది వుంటుందేమో. ఇప్పుడు పెళ్ళిచేసుకుంటే ఆరునెలలో విడాకులిచ్చుకుంటారు."

"హరి ! హరీ ! ఎంతమాట విన్నాను. ఎంతమాట ! నా చెవులు పగిలిపోకుండా వున్నాయేమి?" అని నిర్మల చెవులు మూసుకుని ఆక్రోశించింది.

"ఏడిశావ్‌గాని సీరియస్‌గా వుండు. అసలు నీకీ ప్రేమ జబ్బు ఎలా సంభవించిందో చెప్పుకురా. ఎన్నాళ్ళ కిందటినించీ మొదలు ఇది?"

"మూడు నెలలయ్యిందే అబ్బా! మూడు యుగాలైనట్టుందే !"

"సరేలె ! కవిత్వం రానివ్వకు జరిగింది జరిగినట్టు చెప్పు."

"ఏమీలేదే? ఒక్కసారేమో మా కాలేజీలో మామిడిచెట్టు కింద మంచం వేచిన్నబ్బాయి నన్ను చూసి నవ్వాడే. నేనూ నవ్వానే ! ఆ మర్నాడేమో 'నిర్మలగారూ' అని పిల్చాడే. నేనూ 'వసంత్‌గారూ' అన్నానే. అతని బళ్ళో పేరు వసంత్‌లే. మళ్ళీ ఆ మర్నాడేమో "నిర్మలా ! నేను నీకోసమే పుట్టాను." అన్నాడే. "అవును వసంత్ ! నేనుకూడా నీకోసమే పుట్టాను" అన్నానే. అప్పుడేమో...."

"ఓహో ! మీ ప్రేమ పెద్ద పెద్ద దూకుళ్ళతో అభివృద్ధి చెందిందన్నమాట"

"అవునే విమలా! వసంత్ బాగాపొడుగు జుట్టు పెంచుకునేవాడు. "నీ మొహం కనపడక నాకు దిగాలేసోంది వసంత్ ! అంత పొడుగుజుట్టు తీసెయ్యి. లేకపోతే గట్టిగా జడేసుకో" అన్నానే. ఆ మర్నాడే చిన్న క్రాపు చేయించుకుని వొచ్చేశాడే. ! నాకు నచ్చని మచ్చల చొక్కాలుకూడా మానేసి తెల చొక్కాలు కుట్టించుకున్నాడే. అప్పుడనుకున్నాను గట్టిగా. నేనీ భూప్రపంచంలో వసంత్‌ని తప్ప ఇంకెవ్వర్నీ పెళ్ళి చేసుకోకూడదని."

"వూఁ బాగానే వుంది గేటుతియ్యడం రాని తెలివితక్కువ దద్దమ్మని ప్రేమించావు."

"మీ గేటు సంగతి చెప్పకులే అంతా తుప్పుపట్టి ఏడ్చిందది."

"సరే, గేటుని వొదిలేద్దాం ఇప్పుడు పెళ్ళి చేసుకుని ఎక్కడ వుంటారు మీ దిద్దరూ ?"

"ఎక్కడో వుంటాం."

"ఎలాగ బతుకుతారు ?"

"ఎలాగో బతుకుతాం."

"ఏం తింటారు ?"

"ఏదో తింటాం."

"అయితే సరే, మి మ్మల్నిద్దర్నీ సాయంత్రమే తీసికెళ్ళి చేర్పించేస్తాను."

"ఎక్కడా ?"


"పిచ్చాసుపత్రిలో...."

"మాకేం పిచ్చెక్కలేదు."

"ఈ రకం ప్రేమా పిచ్చి ఒకటే. పదిహేడేళ్ళకి పెళ్ళిచేసుకుంటావేం. పెళ్ళి ! ఇల్లూవాకిలీ లేదు. వుద్యోగం సద్యోగం లేదు. తాడూబొంగరంలేదు. పెళ్ళి చేసుకుని ఏం చేస్తావు ? వెయ్యేళ్ళదాకా పెళ్ళి చేసుకోనన్నావుగా అసలు?"

"వారం రోజుల్లో చేసుకుంటే చేసుకుంటానేమో అన్నాగా మళ్ళీ ?"

"ఓహో ఇదన్నమాట సంగతి ! అనివార్య పరిస్థితి రెండ్రోజుల్లో ఏర్పనా రావొచ్చు, అన్నావు. ఇదా సంగతి ? నోరు మూసుకుని ఎవరిదారిన వాళ్ళు వెళ్ళండి.





ముందు చదువులు పూర్తిచెయ్యండి. ఆ తరవాత ఇద్దరూ ఉద్యోగాలు సంపాయించుకోండి. అప్పుడూ పెళ్ళి. గిళ్ళి!"

"అమ్మో! ఎన్నాళ్ళు పడుతుందే అదంతా?"

"పదేళ్ళు."

నిర్మల నేలకొరిగింది.

"ఏడికావుతే. లేచి కూర్చో" అని విమల కేక పెట్టగానే హడలి లేచి కూర్చుంది. "పదేళ్ళా!" అని కలవరించింది.

"పోనీ ఎనిమిదేళ్ళు."

"ఈ లోగా పెద్దవాళ్ళు నాకు ఏ రాక్షసుడితోనన్నా...."

"ఎదిరించూ.... నాకిష్టం లేదని చెప్పెయ్యి. సమస్య వొచ్చినప్పుడు పోట్లాడకుండా పారిపోయే ఐతుకేం ఐతుకే! ధైర్యంగా నిలబడు. నా కోసం సంబంధాలు చూడెక్కర్లేదని చెప్పెయ్యి. ఇంకా మీవాళ్ళు మొండితనం చేసి సంబంధం నిర్ణయిస్తే అప్పుడే బైటికి రావచ్చు వాళ్ళని సళ్ళు రాలగొట్టి."

"ఆ పని ఇప్పుడే చేసేస్తే?"

"ఇప్పుడే చేస్తే ఏం తింటావే గాడిదా! బుద్ధి లేకండా తయారయ్యావు. ఈ వసంతుడు నిన్నే గంగలో ముంచుతాడో. వాడి మంచిచెడ్డలు తెలుసుకోకుండా అంత కొందరెందుకే దున్నపోతా!"

"హరి! హరీ! ఎంతెంత మాటలంటున్నావే! నన్నెన్ని మాటలైనా అను. నా వసంత్‌ని అంటే భరించలేను. నీ కాళ్ళ దగ్గర తలబద్దలుకొట్టుకుని చచ్చిపోతాను."

"వుండు నా కాళ్ళు చితగ్గొట్టకు పీడ! .........ఇంతకీ ఎంత కట్నం కావాలంటున్నాడేవిటి నీ ప్రియుడు?"

"ఛీ! ఛీ! కట్నం తీసుకుంటాడా నా వసంత్?"

"ఏం! తీసుకోడా? తీసుకోకపోతే లేవ


# మామిడిచెట్టుకు జామకాయలా?

ఓ మామిడిచెట్టు వుంది. అది మామిడికాయలు కాస్తుంది. అయితే, అది మామిడికాయలు కాస్తుంది గనుకనే దాన్ని మామిడిచెట్టు అంటున్నామా? మామిడిచెట్టుకు మామిడికాయలు కాయకపోతే మాత్రం దాన్ని మామిడిచెట్టు అనమా? అది మామిడిచెట్టు గనుక ఎప్పుడైనా కాయలంటూ కాస్తే మామిడికాయలే కాస్తుంది. కాని జామకాయలు కాయదు. మరో విషయం ఏమిటంటే, మామిడిచెట్టుకు కాపు వున్నా లేకున్నా అది మామిడిచెట్టే అవుతుంది. ఎంచేతనంటే, మామిడికాయలు లేని మామిడిచెట్టును పట్టుకొని జామచెట్టు అని పిలువం. కాపును బట్టి చెట్టుకు పేరు పెట్టం కాని చెట్టునుబట్టి కాపు వుంటుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే మామిడిచెట్టు పుట్టుక మామిడి విత్తనంలోంచి. మామిడి చెట్టుగా పుడుతుంది! మామిడి చెట్టుగా పెరుగుతుంది. అనక యెప్పుడైనా పలిస్తే మామిడికాయలే కాస్తుంది. కాయలు కాయకపోయినా మామిడిచెట్టే అవుతుంది. మామిడి స్వభావాన్నే సంతరించుకొంటుంది.

ఒకవేళ పాప పుణ్యాలను వివేచించడంచేత యేమనిషైనా పాపకార్యాలు చేయడం మానివేసినా పుట్టుకతోనే, సహజంగానే పాపమును సంతరించుకొన్న మనిషి పునీతుడెలా కాగలడు? అంచేత పాపం చెయ్యని మనిషికూడా పాపిఅనే అర్థమవుతోంది. కాకపోతే పాపం చేసిన మనిషి మరింత పాపాత్ముడవుతుంటాడు.

పోతే, పాపాత్ములంతా నరకానికే వెళ్ళారు అనేది మనం సర్వసాధారణంగా అంగీకరించే సత్యం. అలాంటప్పుడు మనం నరకం నుండి తప్పించుకొనేందుకు మార్గం ఏదీలేదా అనే తలంపు మనలో కలిగితీరుతోంది. ఏ పాపాత్ముడైనా నరకం నుండి తప్పించుకొనే మార్గం. స్వర్గ ప్రాప్తి పొందేందుకు సోపానం ఒకటుంది. "నేనే మార్గం, సత్యం, జీవం" అన్నారు యేసు క్రీస్తు ప్రభువు. ఆ యేసు స్వామిని తెల్సుకోవడం ముక్తి యోగం లభించడమే అవుతుంది.

—బి. వి. ప్రతాప్ కుమార్

ముక్తి మార్గమైన యేసు స్వామినిగూర్చి వివరంగా తెలియజేసే మచ్చుతైన పుస్తకంకోసం వెంటే మాకు వ్రాయండి. ఉచిత బహుమతిగా మీకు పంపిస్తాం.

ఎ. యం. జి. ఇండియా,

పోస్టుబాక్సు నెం. 1820, హైద్రాబాద్—500 020, ఆంధ్రప్రదేశ్.

ట్నించీ సాధించి చంపుతాడే పోజుకొట్టి. ఎంతో కొంత పారెయ్యడమే మంచిది."


"శివ! శివా! నా వసంత్‌ని ఎంత అపార్థం చేసుకున్నావ్!"

"నాలిక తెగ్గోస్తాను. ఆ వెధవకూత లేవిటి ఆ ప్రమానూ? నోరుమూసుకుని చెప్పింది విను. 'ప్రేమ గుడ్డిది' వొప్పుకుంటావా ముందు!"

"వొప్పుకోను. ప్రేమ జ్వాజ్వల్యమానమైన కాంతి? ప్రేమ మిట్టమధ్యాహ్నపు మార్తాండుడి వెలుగు! ప్రేమ వున్నతాగ్రాలను చేర్చే సాహసం! ప్రేమ అనంతానంత విశ్వ సౌందర్యం! బంగారాన్ని అగ్ని శుద్ధి చేసినట్టు మానవుల్ని ప్రేమ శుద్ధి చేస్తుంది. ప్రేమ గుడ్డిదికాదు. పిచ్చి విమలా! తెలిసిందా?"

"చ్ఛ! బాగా ముదిరింది పాపం" అని విమల గాఢంగా నిట్టూర్చింది. ఈ మాటలన్నీ ఎవరు చెప్పారే నీకు?"

"ప్రేమే చెప్పింది."



"పోనీ ప్రేమ గుడ్డిది కాదులే. నేనూ ఒప్పుకుంటాను. కానీ, దానికి షార్ట్ సైట్ (హ్రస్వదృష్టి.) దానికి దగ్గర చూపేగానీ దూరం చూపు వుండదు. అది దూరం చూడలేదు. అదన్నా వొప్పుకుంటావా"

"ఆలోచిస్తాలే చెప్పు."

"మూడు నెలల ప్రేమకే జీవితం అర్పణచేస్తే.... అయ్యో! పిచ్చిదానా!


# JOIN AT ONCE

BEST RESULT! VERY LOW FEE! EFFICIENT POSTAL TUITION!

1. M.B.A., M.B.M., A.M.I.B.M., D.B.A., D.B.M. LL. B (Any Degree Holders are eligible)
2. MYSORE/ANDHRA B. A., B. Com. & M. A. (No previous School or College study required)
3. OSMANIA B.A., B.Com (One Sitting) (P.U. C. / INTER Passed are Allowed.)
4. S.V. M.A.,/M. Com (Two Sittings)
5. COM. UNIVERSITY-INTER, D. Com, B.Com, B.Com (Hons) & M.Com (S.S.L.C., S. S. C., H. S.C., MATRIC, P. U. C., Pre-degree, INTER, ENGG, DIPLOMA Passed/Failed are eligible)
6. ANDHRA MATRIC (No Previous School Study required)
7. HOMOEOPATHY 8. ACCOUNTANCY
9. ALLOPATHY 10. SERVICE COMMISSION

POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!

Recognised and Affiliated with I. A. E., I. B. A. M., A. I. C. A & COM. UNIVERS

GUARANTEE CERTIFICATE WILL BE ISSUED

For full particulars please send Rs 2/- by M.O.


**SRI MURUGAN TUTORIALS**

[Estd : 21-3-1952 ★ Govt Regd No. : 3072]

H. O : RISHIVANDIAM, PIN-606 205. TAMILNADU.

**Regional Office : 41, Arcot Road, Kodambakkam, MADRAS-24**

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్స్, 2x2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ...వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పిటల్ రోడ్డు,
గవర్నరుపేట  విజయవాడ-2.





డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావు స్ క్లినిక్
డి. వి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. 1010.

SUVARNA




నవ్వాలో, ఏడవాలో తెలీడంలేదే!"

"యాడవొద్దులే. అదేదో చెప్పు."

"చక్కగా కొన్నేళ్ళు నిరీక్షించండి. ఒకరికోసం ఒకరు ఎదురుచూస్తూ నిరీక్షించడంలో ఎంత మాధుర్యం వుంది! కొన్నేళ్లు ఆగితే ఎన్ని విషయాలు తెలుస్తాయి! ఎంత జ్ఞానం వొస్తుంది! ఎంత స్వతంత్రమైన వ్యక్తిత్వాలేర్పడతాయి! ఈ లోపల మీ ప్రేమ నిజమైనదో, కాదో, బలమైనదో కాదో కాలం రుజువు చేస్తుంది. మీ మనసులు మారతాయేమో...."

"హేవిటీ! నా మనసా?.... మారుతుందా?"

"పోనీ అతని మనసూ"

"హేవిటీ! వసంత్ మనసా?.... మారుతుందా!"

"పీకనొక్కి చంపుతాను. ఏవిటావిర్ఘాంతాలు! నేను చెప్పేదేమిటి? మువ్వర్థం చేసుకునేదేవిటి! నాక్లాస్‌మేట్ హేమ ఇంకో మతం వాణ్ణి ప్రేమించి పెళ్ళిచేసుకుంది. వాళ్ళిద్దరూ మతాలువాదిలేకారమనుకున్నారు! తనే వాడి మతంలోకి మారింది. అలాంటి దాసిపత్వంకన్నా ఆ ప్రేమకో సలాం కొట్టడం వెయ్యిరెట్లు నయంకదూ?"

"ఛీ! నేను మీ హేమలాగ చేస్తాననుకున్నావా? వసంత్ ఇంకో మతంవాడు కాదుగానీ.... అయితే నన్ను తన మతం మారమంటే వళ్ళు కాలగొడతాను."

"ఈ సంగతి గాకపోతే ఇంకోటీ, బుచ్చిబాబు పెద్దమ్మకూతు రొకమ్మాయి ప్రేమవివాహమే చేసుకుంది. ఆ మొగుడు దీన్ని తీసుకుపోయి తల్లి కాళ్ళ దగ్గరపారేశాడు. ఇది ఎంతమంది పిల్లల్ని కనాలో వాడి ఇష్టం, వాడి తల్లి ఇష్టం, దీని ఇష్టంకాదు."

"అయితే విమలా! పిల్లల సంగతి కూడా పెళ్ళికి ముందే మాట్లాడేసుకోవాలేవిటే?" అని కొత్త సందేహంలోపడింది నిర్మల.

"నేనింతమంది పిల్లల్నే కంటాను, నీ కిష్టమేనా?" అని ఎగ్రిమెంట్లూ, షరతులూ రాసుకోరు. పిల్లల విషయంలో వాడి అభిప్రాయాలెలా వున్నాయో గ్రహించు. వాడు బాదసుళ్ళు కనపడితే వాడికి సలాం కొట్టాలి. నీ వసంతుడి రంగులు అప్పుడే నీకేం తెలుసు? మా నాయనమ్మకి మగపిల్లలు కావాలంటాదేమో! మా మేనత్తకి ఆడపిల్లలు కావాలంటాదేమో! అప్పుడు వాడితో పోట్లాట వేసుకుంటాను అంటావా? అడుసు తొక్కనేల? కాలు కడగనేల? కొన్ని సంవత్సరాలపాటు వాణ్ణి పరీక్షించాలి. నిన్ను నువ్వు పరీక్షించుకోవాలి. నీ అభిప్రాయాలు స్పష్టం చేసుకోవాలి. అన్నివిధాలా నీకు సరిపడతాడనే నమ్మకం వుంటేనే.... అసలు పాఠం మరిచిపోయానేవ్! వాడు అవితరసాధ్యుడో, లేదో తెలుసుకోవాలి. అది ముఖ్యం అసలు."

"బాబోయ్ విమలా! ఇంకా ముఖ్యమైన సంగతి మరిచిపోయానేవ్. చిన్నబ్బాయి గురక పెడతాడేమో నాకేం తెలుసే?" అని కెవ్వున అరిచింది నిర్మల.

"అదుగో, చూశావా మరి?....నీ ప్రేమ అంత గాఢమైందన్న మాట! నీ ప్రేమపోవడం అంతలో వుందన్న మాట!"

"అది కాదే, గురకపెడితే భయం వెయ్యదూ?"

"నోరుముయ్యి" అనే ముక్తాయింపుతో విమల ఆ సమావేశం చాలించింది.

[ఇంకా వుంది]